2016

**BOBBY.NANI's**

# కొన్ని సంవత్సరములకు ముందు....



01.01.2016

# ముందుమాట

## నా గురించి....

46 రోజుల నిర్విరామ, నిరంతర అనేకానేక ఆలోచనల ప్రవాహపు సంధ్రములోనుంచి మీ ముందుకు వచ్చిన ఈ "కొన్ని సంవత్సరములకు ముందు... " మాహా కావ్యం.. చిత్తశుద్ధితో, స్తితప్రగ్నుడనై, ఇదే లోకంగా ఒక మహాయజ్ఞం గా భావించి తుదకు సంపూర్ణం చేసి మీకు అందించాను.. ఈ మధ్యలో నాకు ఎన్నో, ఎన్నెన్నో అనుభవాలు ఎదురయ్యాయి.. వాటిల్లో కొన్ని.. ...

వందల సంఖ్యలో మిత్రులను సమకూర్చుకున్నాను... మహా మహా పండితులతో, పరమ పురుషులతో ఒక స్నేహపూర్వక సాంగిత్యం సమకూరింది.. మాతృత్వాన్ని పంచె తల్లులు, ప్రేమను పంచే సోదరీలు, బయ్యా అంటూ ... కల్మషమైన మనసుతో కమ్మగా పిలిచే సోదరులు, మిత్రమా, నేస్తమా, స్నేహమా అంటూ సెలయేరులా సవ్వడి చేస్తున్న నా స్నేహితులు, స్నేహితురాళ్ళు, అల్లుడూ నువ్వు చిన్నారి పెళ్ళికూతురు రచయితను తలదన్నేలా రాస్తున్నావ్ రా అని వెనుకనుంచి భుజం తట్టిన మామయ్య లాంటి మహాత్ములను.. నాకు జన్మనిచ్చిన కొన్ని గంటలకే చనిపోయిన నా తల్లిని .... ఇన్ని సంవత్సరాలు అయినా కూడా నీ మాటలతో ఆమెను, ఆమె నాకు జన్మను ఇస్తున్న సమయాన్ని కళ్ళకు కట్టినట్లు చెప్పి ఒకరోజంతా కంటికి తేరికే లేకుండా చేసావ్ కదా బయ్యా ... అన్న ఒక సోదరుని మాటని ఎలా మరచిపోగలను... నా పిల్లల్ని నీలానే పెంచుకోవాలని వుంది నాని అన్న ఒక తల్లి అన్న మాటను ఏల మరవను..

పొగడ్తలకోసం, కామెంట్ల కోసం పనికిమాలినవి రాస్తూ నీ సమయాన్ని జ్ఞానాన్ని వృధా చేస్తున్నావని అన్న నా ఆప్త మిత్రుని మాటకు..... తిరిగి నేను కొంచం తననే వేలెత్తి అన్న మాటను .... ఎందుకు అలా అన్నానా ?? అని రెండు రోజులు తలుచుకొని బాధపడిన సంగతులని ఎలా మరువగలను... గూగుల్ లో ఈ కథను కాపీ చేసి ఇక్కడ పెడుతున్నావ్ ... అన్న ఒక మిత్రుడను ఎలా మరవను.. ఇలా ఒక్కటి కాదు, వంద కాదు, అంతకన్నా ఎక్కువ విమర్శలు, పొగడ్తలు నాకు ఎప్పుడూ వుంటూనే వుంటాయి.. విమర్శలలో నాలో వున్న లోపాల్ని, పొగడ్తలలో ఎదుటివారి ఆతర్యాన్ని లోతుగా అధ్యయనం చేస్తూ ఎప్పటికప్పుడు నన్ను నేను మార్చుకుంటూ, మలుచుకుంటూ వెళ్తున్నాను.. వెళ్తాను కూడా.. పొగడ్త అయినా, విమర్శ అయినా ఒకేలా స్పందిస్తూ వారి వెలకట్టలేని అభిమానాలను అందుకుంటూ ముందుకు వేల్తానే తప్ప మధ్యలో విరామం తీసుకోవడం, అలసిపోవడం నాకు చేతకాదు అని మరొక్కసారి విన్నవించుకుంటూ.. ఈ కథ రాయడం మొదలు పెట్టిన దగ్గరనుంచి చివరి పంక్తి వరకు చదువుతూ వస్తున్న నా ప్రియ మిత్రులకు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు తెల్పుకుంటూ.. అలాగే మంచి మంచి చిత్రాలను అందించిన గూగుల్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ.. నేనేనా ఇన్ని పుటలు, ఇంతటి మహా కావ్యాన్ని రచించింది..అంతటి జ్ఞానాన్ని నాకు అందించి, జన్మ నిచ్చిన నా తల్లి, తండ్రులకు పాదాభివందనం చేస్తూ.. అసలు ఈ కథ రాయాలని నన్ను ప్రోద్భలించి నాతోపాటు పని చేస్తూ నాకు సోదరుని వరుస అయినటువంటి శ్రీధర్ అన్నకు నా నమస్సుమాంజలి తెల్పుకుంటూ.. అలాగే నా మరోసహోద్యోగి అయిన సురేష్ కి నా

ఆనందాన్ని తెలియజేస్తూ నా పక్కనే ఎప్పుడూ వెన్నంటే వుండి, అప్పుడప్పుడూ నా మస్తిష్కానికి అందని సూచనలు, సలహాలు ఇస్తూ వస్తున్న నా మార్గదర్శి అయిన నా అర్ధాంగి కి ఈ ప్రేమికుల రోజు చిరు కానుకతో తనకి అంకితం చేస్తూ ... ఇంతటితో సెలవు తీసుకుంటూ వున్నాను..

ఈ కథ నా జీవితంలో ఒక మైలురాయిగా మారిపోయింది.. నేనేంటో నాకే కొత్తగా నన్ను పరిచయం చేసింది...

చివరగా ఒక్క మాట..

ఇలా రాయడం పెద్ద కష్టమేమీ కాదు.. దానికి కావాల్సిందల్లా.. కొంచం ఓపిక, రాయాలనే తపన, శ్రద్ధ వుంటే చాలు... దయచేసి ఒకరు రాసినవి మీరు రాసినట్లుగా వారి ఎంగిలిని తాకకండి.. మీరేంటో మీరు తెలుసుకోండి.. స్వతహాగా రాయడం అలవాటు చేసుకోండి.. రేపటి మీ, మీ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయండి.. కాపీ అనే బీటలులా వారి జీవితాన్ని మారనివ్వకండి..

బాబీ.నాని

## కొన్ని సంవత్సరములకుముందు ....

ఒక నిరుపేద కుటుంబం వుండేది. తండ్రి పేరు శేఖర్, తల్లి పేరు మంజుల, బాబు పేరు రవి, పాప పేరు రమ్య..... తల్లి, తండ్రులు అయిన శేఖర్, మంజుల పొలం పనులలో ఎప్పుడూ కష్టపడుతూనే వుండేవారు.. వారు యెంత కష్టపడినా కూడా ప్రతీ రోజు వారి కుటుంబములో ఎవరో ఒకరు నీళ్ళు తాగి సరిపెట్టుకునే వారు... పాప (రమ్య)కు 5 ఏళ్ళు, బాబు (రవి) కు 8 ఏళ్ళు ... రమ్య చాలా చాలాకీగా ఉంటూ వుండేది. కాని రవి మాత్రం ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ అసహనంతో, అసంతృప్తితో, ఈ ప్రపంచంలో తను మాత్రమే వొంటరి అన్నట్లు ఉండేవాడు... తల్లి, తండ్రులు బిడ్డలకు సరిగా తిండికూడా పెట్టలేక పోతున్నామే అనే భాద ఒక పక్క వుంటే, రవి ప్రవర్తన చూసి మరింత కృంగిపోయి జీవించుచుండగా ...ఒకరోజు ..

అందరితో చాలా పొదుపుగా మాట్లాడే రవి చాలా చలాకీగా ఈ మధ్య కాలంలో ఎవరితోనో మాట్లాడుతున్నట్లుగా అతని తల్లి, తండ్రులు గమనించారు.. కాని ఎవరితో అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు... అలా కొన్ని రోజులు గడిచిపోయాయి... రవిలో రోజు రోజుకో మార్పు సంతరించుకుంటూ వుంది.. ప్రతీ పనిలోనూ వేగం, తెలివితేటలూ, చలాకీ తనం, అంత చిన్న వయస్సులోనే ఎవరితో ఎలా మాట్లాడాలో అలా మాట్లాడే స్వభావం అన్నీ కళ్ళముందే చక చకా జరిగిపోతున్నాయి... నిరుపేద కుటుంబం అయినందువల్ల రవి గవర్నమెంట్ స్కూల్ లో చదివేవాడు... ప్రతీ క్లాసు లో ముందంజలో ఉండేవాడు ... అతని తల్లి, తండ్రులు ఏంతో సంతోషంలో మునిగిపోయారు... కాని ఎందుకు ఇలా రవి లో మార్పు వచ్చినదో అనే అంశాన్ని పూర్తిగా విస్మరించారు... ఇదే విషయం ఒకరోజు మంజుల తన భర్తతో ప్రస్తావించగా ఏది ఏమైతే మనకెందుకు మన బిడ్డ మనకు దగ్గరయ్యాడు వాడి ప్రవర్తనలో మార్పు వచ్చింది ... జరిగిన విషయాలు మనకు అనవసరం జరుగుతున్న పరిస్థితులే మనకు ముఖ్యం అని శేఖర్ తన భార్య మంజులతో చెప్పాడు... ఆమె కూడా అందుకు అడ్డు చెప్పకుండా

అంతటితో ఈ విషయాన్ని వదిలేసింది...

రవి పెరిగి పెద్దవాడు అవుతూ 10 వ తరగతికి వచ్చాడు.. తల్లి, తండ్రులు ఇద్దరూ ఆలోచనలో పడ్డారు... బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనం అందరం ఈ గ్రామంలోనే వుంటే పిల్లలకు భవిష్యత్తు అనేది వుండదు... ఎదుగు, బొదుగు లేకుండా ఎన్నో ఏళ్ళనుంచి ఇక్కడే వున్నాం... రవి పెద్దవాడు అవుతున్నాడు బాగా చదువుతున్నాడు.. రమ్య కూడా వయస్సుకు వస్తుంది. తనకు మంచి సంబంధం చూసి అత్తవారింటికి పంపించాలి... అందుచేత మనం మన పొలాన్ని ఎవరికైనా విక్రయించి ఈ గ్రామాన్ని వదిలి పట్నం పోదాం అక్కడ ఏదో ఒక పనిచేసుకుంటూ బిడ్డలను సక్కగా చూచుకుందాం .... అని మంజుల తన భర్త శేఖర్ తో చెప్తుంది ... శేఖర్ తన భార్య చెప్పిన మాటలను పదే పదే గుర్తుచేసుకుంటూ ఆలోచనలో పడిపోతాడు...

ఈ పొలం ఎన్నో తరాలుగా పెద్దలనుంచి మనకు సంక్రమించింది.. ఇప్పటివరకు ఇది మనకు ఒక ఆధారంగా నిలిచి వుంది.. ఇప్పుడు ఇది అమ్మాలంటే చాలా భయంగాను, భాదగాను వుంది మంజుల అని తన భార్యతో తన ఆవేదనను పంచుకుంటాడు శేఖర్ ... వెంటనే మంజుల ఇలా అంటుంది... మీరు చెప్పింది నిజమే అండి.. ఈ పొలం మనకు అమ్మలా ఇప్పటివరకు అండగా వుంది.. కాని పిల్లల భవిష్యత్తు ఈ పొలం మీదేకదా ఆధారపడివుంది.. మనకు వేరే ఆస్తి లేదు కదా.. మీరు ఇంకేమి ఆలోచించకుండా జరగాల్సిన పని చుడండి అని చెప్తుంది... అందుకు శేఖర్ సరే నాకు ఈ రాత్రికి గడువు ఇవ్వు నేను మరొక్కసారి ఆలోచించి పొద్దుగాలే చెప్తాను నా నిర్ణయం అని చెప్తాడు...

ఉదయం లేచి చూసేసరికి... వాళ్ళ అబ్బాయి రవి అక్కడ లేడు ... ఊరు మొత్తం వెతికి చూసారు ఎక్కడా కనిపించలేదు...

ఇంతకీ ఆ రోజు రాత్రి ఏమైంది ?? రవి ఎందుకు కనపడటం లేదు.. ఎక్కడికి వెళ్ళాడు ..??

తెలుసుకోవాలంటే మళ్ళీ మన ప్రయాణాన్ని మొదలు పెడదాం రండి..

కొన్ని గంటల తరువాత రవి ఇంటికి వస్తాడు... రవిని చూసిన తల్లి, తండ్రులకు ఒకపక్క ఆనందం మరోపక్క కోపం తన్నుకు వచ్చాయి.. శేఖర్ గట్టిగా ఆవేశంతో ఏరా ఎక్కడకు వెళ్ళావ్ అంత ఉదయాన్నే ఎప్పుడూ లేదు ఏంటి ఈ కొత్త, కొత్త అలవాట్లు ఎవరు నేర్పించారు ఇదేనా నువ్వు స్కూల్ లో వెలగబెట్టే చదువు అని కోపంతో మాట్లాడుతుండగా .. మధ్యలో మంజుల జోక్యం చేసుకుని రేయ్ నాన్న, ఎక్కడకు వెళ్ళావ్ రా... మేమంతా యెంత కంగారు పడ్డామో తెలుసా ! అని చెప్పగానే రవి చెప్పిన సమాధానం విని నిర్ఘాంతపోతారు ...

నేను మన గ్రామానికి వుత్తరం వైపు వున్న తాతయ్య, నాన్నమ్మ ల ఇంటికి వెళ్లి వస్తున్నాను.. మీరు రాత్రి మాట్లాడుకున్న విషయం నేను విన్నాను... పొలం అమ్మాలా, వద్దా అని మీరు చాలా బాధపడుతూ వున్నారు కదా.. అందుకే తాతయ్య, నాన్నమ్మల అభిప్రాయాన్ని తెలుసుకొని వచ్చాను.. అని చెప్పగానే శేఖర్, మంజుల ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నారు... ఇంతలో రమ్య వచ్చి హై అన్నయ్య నన్ను కూడా తాతయ్య, నాన్నమ్మ ల దగ్గరకు తీసుకు పోవచ్చుకదా అని అడుగుతుండగా ... ఇంతలో శేఖర్, మంజుల తేరుకొని రమ్యా నువ్వు వెళ్లి పక్కన ఆడుకోమ్మా అని తనని పంపించేస్తారు...

రేయ్ రవి ఏం మాట్లాడుతున్నావ్ రా నువ్వు అని శేఖర్ అడుగగా... నిజం నాన్న... నేను తాతయ్య, నాన్నమ్మ ల అభిప్రాయం తీసుకున్నాను... వాళ్ళకు ఎలాంటి ఇబ్బంది లేదు అంట. మా భవిష్యత్తు కోసం మీరు తీసుకున్న నిర్ణయం సరియైనది అని ముఖ్యంగా ఈ ఆలోచనను చేసిన అమ్మను చాలా మెచ్చుకున్నారు.. అన్నట్లు మర్చిపోయా నాన్న, నిన్ను నానమ్మ మరీ మరీ అడగమని చెప్పింది.. నువ్వు రోజు రాత్రిపూట నానమ్మను తలుచుకొని ఏడుస్తూ ఉంటావంట కదా... అలా

బాధపడకు అని చెప్పమని చెప్పింది... నీ వల్ల తను ఎప్పుడూ బాదపదలేదని చెప్పమని చెప్పింది..

ఇవన్నీ వింటున్న మంజులకు ఏమి అర్ధం కాక అలానే నిస్తేజంగా నిలబడిపోయి వుంది... శేఖర్ మాత్రం కంటి నిండా నీటిని నింపుకొని అలా మాట పెగలని వాడిలా ఉండిపోయాడు.. ఏదో చెప్పాలనుకుంటున్నాడు శేఖర్ కాని గొంతు రావట్లేదు... కొన్ని నిమిషాలు అక్కడ నిశబ్ధ వాతావరణం నెలకొంది..

మరికొన్ని నిమిషాల తరువాత ...

మంజుల ఆ నిశ్శబ్దాన్ని చేదించి .. ఏవండి ఏం మాట్లాడుతున్నాడు వీడు మీకేమన్నా అర్ధం అవుతుందా అని అనగానే శేఖర్ వెంటనే రవి చెయ్యి పట్టుకొని తాతయ్య, నాన్నమ్మ లు ఉంటూ వున్న ... గ్రామానికి వుత్తరం వైపు వున్న స్మశానానికి తీసుకువెళ్తాడు.. మంజుల కూడా హడావిడిగా వారివేనుక పరుగులు తీస్తుంది.. అక్కడకు వెళ్ళాక గాని మంజులకు అసలు విషయం తెలియలేదు..

శేఖర్ రవి చెయ్యి పట్టుకొని అక్కడ రెండు పక్కనే వున్న సమాధుల దగ్గరకు తీసుకెళతాడు... ఇప్పుడు చెప్పురా రవి మీ తాతయ్య, నాన్నమ్మ లకు నన్ను క్షమించమని అని అక్కడ వున్న సమాధులమీద పడి ఏడుస్తూ వుండగా మంజుల వచ్చి శేఖర్ ని ఓదారుస్తుంది ... ఏమైంది అండి ? ఇవన్నీ వీడు ఎలా చెప్పగలుగుతున్నాడు ?? వీడికి ఎలా తెలుసు అని అడుగగా ... శేఖర్ మాట్లాడుతూ.. వాడికి చనిపోయిన మా అమ్మ, నాన్నలు కనిపిస్తున్నారు అని చెప్తాడు.. అది విన్న మంజుల ఆశ్చర్యంతో వెంటనే రవి దగ్గరకు వెళ్లి ఇలా అడుగుతుంది... నీకు కేవలం తాతయ్య, నాన్నమ్మ లే కనిపిస్తున్నారా లేక అందరూ కనిపిస్తారా అని ... దానికి రవి మౌనంగా ఉండిపోతాడు... యెంత అడిగిననూ ససేమిరా చెప్పడు ... సరే గట్టిగా అడగడానికి ఇది సరియైన సమయం కాదని మంజుల ఆగిపోతుంది... కాసేపయ్యాక అందరూ ఇంటికి బయల్దేరుతారు...

కాని మంజులకు మాత్రం మనసు స్థిమితంగా లేదు... ఏవేవో భయాలు, ఎన్నో అనుమానాలు మనిషి వున్నా కాని మనసులో ఒకటే ఆందోళన... ఈ విషయాన్ని ఆరోజు రాత్రి తన భర్త శేఖర్ తో మాట్లాడుతుంది... ఏవండి నాకు ఎందుకో చాలా భయంగా వుంది వాడిని చూస్తుంటే... ఇది ఎక్కడకు దారితీస్తుందో అని అనుమానంగా వుంది.. ఒక్కటి మాత్రం చెప్పగలను వాడు మన దగ్గర ఏదో దాస్తున్నాడు... అదేంటో మనం కనుక్కోవాలి... దానికన్నా ముందు మనం వెంటనే ఈ వూరు వదిలి వెళ్లిపోవాలి.. ఇది చాలా అపాయంలో కూడుకున్న విషయం.. మీరు తేలికగా తీసుకోవద్దు అని భయపడుతూ చెప్తుంది. ఎందుకు మంజుల అంత భయపడుతున్నావ్ ?? ఇప్పటివరకు అంతా బాగానే వుంది కదా... రేపు వాడితో నేను ఏకాంతంగా మాట్లాడుతాలే దాన్నిబట్టి మనం నిర్ణయం తీసుకుందాం.. ఎలాగో వెళ్లాలని అనుకున్నాం కదా... అన్నీ అవే సర్దుకుంటాయి.. మనకు, మన పిల్లలకు ఏమి కాదు నువ్వు ధైర్యంగా వుండు... అని చెప్పి మంజులను నిద్రపించి శేఖర్ ఆలోచనలో పడతాడు..

శేఖర్ చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలు ... తన కుమారుని విషయంలో మళ్ళీ ఎందుకు పునరావృతం అవుతున్నాయి అని ఆలోచిస్తూ వుండగా బయటనుంచి తనని ఎవరో చిన్నగా పిలుస్తున్నట్లు గ్రహిస్తాడు శేఖర్ ...

ఇంతకీ శేఖర్ కి చిన్నప్పుడు జరిగిన సంఘటనలు ఏంటి ?

బయట శేఖర్ ని అంత అర్ధరాత్రి పూట పిలుస్తున్నది ఎవరు ?

మరి ఇంకెందుకు ఆలస్యం...వెళ్లి తెలుసుకుందాం పదండి ...

శేఖర్ బాల్య దశలో వున్నప్పుడు స్నేహితులు ఎవ్వరూ వుండేవారు కాదు కారణం వారి ఇల్లు వూరికి చాలా దూరంలో విసిరినట్లు వుండేది... చుట్టుపక్కన ఇరుగు, పొరుగు ఎవ్వరూ వుండేవారు కాదు... శేఖర్ వాళ్ళ తల్లి, తండ్రులు ఎప్పుడూ పనుల్లో

మునిగిపోయేవారు.. శేఖర్ మాత్రం తనలో తనే ఏదేదో మాట్లాడుకుంటూ పిచ్చివాడిలా ఉండేవాడు.. అలాంటి ఒక పరిస్థితిలో శేఖర్ కొన్ని రోజులకు ఒంటరిగా ఉండటానికి అలవాటుపడిపోయి ఇంటికి వచ్చిన తల్లి, తండ్రులతో కూడా మాట్లాడేవాడు కాదు... ఇవన్నీ వాళ్ళకు తెలిసేవి కావు... వేళకు తింటున్నాడ, నిద్రపోతున్నాడ అనే విషయం కూడా పట్టించుకోకుండా వారి వారి పని వత్తిడిలో కాలం గడిపేవారు... శేఖర్ ఒక్కడే సంతానం కావడం వల్ల అతను ఇంకా కృంగిపోయేవాడు... కొన్ని సంవత్సరముల తరువాత (యుక్త వయస్సు లో వున్నప్పుడు) ...

శేఖర్ ని ఎవరో పిలిచినట్లు ఒక గొంతును తను వింటాడు... ఎవరో నన్ను పిలిస్తున్నారు అనుకోని మళ్ళీ సంకోచిస్తూ సందిగ్ధంలో వుండగా పదే పదే అదే గొంతుతో పిలుస్తూ వుంటే అటువైపుగా ముందుకు అడుగులు వేస్తూ వెళ్తాడు...

కొంచం దూరం వెళ్ళినతరువాత ఆ గొంతు శబ్దం చాలా దగ్గరగా వున్నట్లు అతను అనుభూతి చెందుతాడు... బాగా గమనిస్తే అతని వెనుకనే ఎవరో వున్నట్లు అతనికి అర్థం అవుతుంది.. వెనువెంటనే వెనక్కి తిరగగానే ఎవ్వరూ లేరు..... అతనికి ఏమి అర్థం కాక గట్టిగా గదమాయిస్తాడు .. ఎవరు నువ్వు నన్ను ఎందుకు ఇంత దూరం తీసుకువచ్చావ్... తీరా ఇక్కడకు వచ్చాక ఎందుకు నన్ను చూసి దాక్కుంటూ వున్నావ్.. అసలు ఏంటి నీ సమస్య అని కోపంతో అరవగా ...

ఆ గొంతు ఇలా అంటుంది.. నేను నిన్ను చూసి దాక్కోలేదు నీ పక్కనే వున్నాను.. నేను ఎవరనేది నీకు అనవసరం కాని నీకు ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని ఇక్కడదాకా నిన్ను తీసుకొచ్చాను అని చెప్తుంది... ఈ మాటలు విన్న శేఖర్ ఒక్కసారిగా ఆశ్చర్యచికితుడై, భయబ్రాంతులతో మూగపోయిన గొంతుతో నువ్వు కనిపించట్లేదు నీ మాట మాత్రమే వినిపిస్తుంది ఎవరు నువ్వు ?? అని అడగగా ... నేను మళ్ళీ నీకు చెప్తున్నాను... నేను ఎవరనే విషయం

నీకు అనవసరం నువ్వు ఆపదలో వున్నావ్ నిన్ను హెచ్చరించడానికే నేను వచ్చాను అని, ఎక్కువసేపు నేను ఉండలేను వెళ్లిపోవాలి అని కూడా చెప్తుంది.. అది విన్న శేఖర్ తన ముందు జరుగుతున్నది కలో, నిజమో తెల్సుకోలేని అయోమయ పరిస్థితిలో వుండగా ... ఆ గొంతు చెప్పడం మొదలు పెడుతుంది...

ప్రతీ మనిషికి ఒక జ్ఞాన రంధ్రం అనేది తల మధ్య భాగంలో పుట్టుకతో వస్తుంది... అది మన లోకానికి, పరలోకానికి ఒక వారధిలా, ద్వారంలా కూడా పనిచేస్తూ ఎన్నో మానవ మేధస్సుకు అందని విషయాలతో కూడి వుంటుంది.. అలాంటి ఒక శక్తివంతమైన జ్ఞాన రంధ్రం పిల్లలు ఏమి తెలియని వయస్సులోనే ఉంటూ వారు పెద్ద అవుతున్న సమయంలో నిదానంగా మూసి వేయబడుతూ చివరికి తల భాగం గట్టిపడి మంచికి, చెడుకు వున్న కొన్ని అతీత శక్తులకు సంబంధించిన ఆ ద్వారం మూసి వేయబడి మనిషి ఒక సామాన్య మానవుని వలె ఈ లోకంలో జీవనం కొనసాగిస్తారు .. ఇది సృష్టి రహస్యం.. ఇకపోతే ఈ జ్ఞాన రంధ్రం అనేది లక్షల్లో ఒక్కరికి మూసివేయబడదు. మరికొన్ని సంవత్సరములు వుండి నిదానంగా మూసివేయబడుతుంది... ఇప్పుడు నీ పరిస్థితి ఇదే.. మనిషికి జ్ఞానం వచ్చిన తరువాత ఈ జ్ఞాన రంధ్రం వుండడం అనేది చాలా అపాయంతో కూడుకున్న విషయం.. ఎన్నో శక్తులు ఇలాంటి ఒక అవకాశం కోసం ఎదురుచూస్తూ వుంటాయి... ఈ దశలోనే నేను నిన్ను కనిపెట్టగలిగాను. అలానే నీతో సంభాషించగలుగుతున్నాను... ఇది అందరికీ సాధ్యం కాదు.. అని చెప్తుండగా మధ్యలో శేఖర్ దూరి నాకు ఏమి అర్ధం కావట్లేదు అసలు ఏంటి ఇదంతా అని అనగానే సరే నేను చెప్పినట్లు నువ్వు చెయ్యి నిన్ను నువ్వు కాపాడుకో అని చెప్తుంది...

అందుకు సమాధానం ఏం చెప్పాలో అర్ధం కాక సరే అని చెప్తాడు శేఖర్. నువ్వు వెంటనే పెండ్లి చేసుకొని ఒక బిడ్డకు జన్మ నివ్వాలి... అప్పుడే నీ ఈ సమస్యకు ప్రస్తుత పరిష్కారం అని చెప్పి మరో ముఖ్యమైన విషయం అని .... నిన్ను చాలామంది గమనిస్తూ వున్నారు ఎవరు ఏం మాట్లాడినా సమాధానం ఇవ్వకు...నువ్వు వాళ్ళ మాటలు వింటున్నావని వాళ్ళు కనుక గ్రహిస్తే ఇక నిన్ను

ఎవరూ కాపాడలేరు.. ఈ విషయం చాలా ముఖ్యం అని చెప్తుంది.. ఇంతకీ వాళ్ళు అంటే ఎవరు అని ప్రశ్నిస్తాడు శేఖర్... వాళ్ళు అంటే కొన్ని దురాత్మలు అని చెప్తుంది...మరి నువ్వు ఎవరు అని అడగగానే కొన్ని రోజుల క్రితం నిన్ను అభిమానించే ఒక వ్యక్తిని ఇప్పుడూ అదే అభిమానంతో నిన్ను కనిపెట్టి నీకు ఈ నిజాన్ని చెప్తున్నాను సమయం వచ్చినప్పుడు నేనెవరనే విషయం తప్పక చెప్తాను  అని చెప్పి వెళ్ళిపోయింది.. శేఖర్ ఎన్ని సార్లు అడిగిననూ ఆ గొంతు వినిపించకపోయే సరికి తను తిరిగి ఇంటిదారి పడతాడు...

మరి శేఖర్ ఇంటికి వెళ్లి ఎప్పుడూ పని వత్తిడిలో వున్న వల్ల తల్లి, తండ్రులకు ఈ విషయాన్ని చెప్తాడా ??
ఒకవేళ చెప్పినా పెండ్లికి ఒప్పుకుంటారా ??
ఒప్పుకున్నా వెంటనే అమ్మాయి దొరుకునా ?

ఎన్ని సమస్యలో కదా ...

అయితే ఇంక ఆలస్యం ఎందుకు శేఖర్ తో కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దాం రండి..

శేఖర్ ఇంటికి వెళ్లేసరికి చాలా పొద్దు పోయింది... హడావిడిగా ఇంటికి వెళ్లి భోజనం చేసి తన పాన్పు మీదకు వెళ్లి ఉదయం నుంచి తనకు జరిగిన సంఘటనలను నెమరు వేసుకుంటూ ఆలోచనలతోనే అలానే ఘాడ నిద్రలోకి జారుకున్నాడు...  తెల్లవారుజామున షుమారు 4 గంటలు కావస్తుండగా ఏదో అలికిడి వినిపిస్తే నిద్రమేల్కొని కళ్ళు తెరిచి చూడగా మళ్ళి ఎవరో పిలుస్తున్నట్లు వినిపిస్తుంది.. కాని ఈ సారి పిలిచే స్వరం మాత్రం ఉదయం పిలిచినది కాదు అని నిర్ధారణ చేసుకొని ప్రత్యామ్నాయం ఆలోచించసాగాడు...ఉదయం తను చెప్పిన మాటలను గుర్తుకు తెచ్చుకుని వినపడనట్లు అలానే కళ్ళు తెరుచుకొని పడుకుండి పోయాడు... ఇక ఆలస్యం చెయ్యకూడదు అని అనుకోని తెల్లవారుజామునే వాళ్ళ తల్లి, తండ్రులకు ముఖ్యమైన విషయం చెప్పాలని వాళ్ళను పనికి కూడా పోనివ్వకుండా పంతంగా వున్నాడు...

వారు అడుగగా ఏంటి శేఖర్ ఎప్పుడూ లేనిది ఈరోజు మమ్మల్ని గుర్తించడమే కాకుండా మాతో మాట్లాడాలని అన్నావు. ఏంటి విషయం అని అడుగగా.. నాకు ప్రస్తుతానికి జాతక రీత్యా బాలేదని మరణం కూడా సంభవించవచ్చు అని ఒక స్వామిజి నాకు చెప్పారు. పరిష్కార మార్గం కూడా ఆయనే ఉపదేశించారు. వెంటనే నన్ను పెండ్లి చేసుకోమని ఒక బిడ్డకు జన్మ ఇవ్వమని చెప్పారు.... కొడుకు మరణం అని వినగానే వారి పనులన్నీ మానుకొని దూరపు బంధువు వరుసకు మామ కూతురు అయిన ఒక లక్షణమైన అమ్మాయిని ఇచ్చి పెండ్లి జరిపించేసారు... అంతా హడావిడిగా జరిగిపోయింది... కాని అడుగడుగునా ఈ కార్యానికి ఎన్నో అడ్డంకులు అయిననూ నిర్విఘ్నంగా కొనసాగింది..

కొన్ని నెలల వ్యవధిలోనే ఆ నూతన దంపతులకు ఒక బాబు జన్మించాడు.. ఆ బాబే మన రవి ... పెళ్లి కాకముందు దాకా శేఖర్ అలాంటి ఒక విచిత్రమైన మనస్తత్వంతో ఉండుట చేత తనకు, మంజులకు పుట్టిన రవికి కూడా అవి వారసత్వంగా తన రక్తంలో కలుపుకొని జన్మించడం జరిగింది... అలానే రవికి కూడా జ్ఞాన రంధ్రం వుందని అప్పుడు శేఖర్ కి అర్ధం అయింది....

ఇక్కడ శేఖర్ ఆలోచించే విషయం ఏంటంటే పెళ్లి చేసుకొని బిడ్డ పుడితే జ్ఞాన రంధ్రం పోతుందనే వాదన నిజమైనది.. అలానే ఇన్నిరోజులు నాకు ఎలాంటి అనుభూతి కలగలేదు.. ఇప్పుడు మళ్ళీ కొత్తగా ఏంటి ? అనే ఆలోచనలతో సతమతమౌతూ వుండగా... .. అలా పక్కన వున్న మంజులను, పిల్లలనూ కనులారా చూస్తూ వుండగా అక్కడ రవి కనిపించలేదు... మళ్ళీ ఒక స్వరం వినిపించింది ఒక్కసారిగా శేఖర్ హడలిపోయి లేచి నిలబడ్డాడు... తన భార్యను నిద్ర లేపడం ఇష్టం లేక .. తను మాత్రమే బయటకు వెళ్ళడానికి సిద్ధపడి ముందుకు అడుగులు వేయ సాగాడు..

తలుపు తెరిచి చూడగానే కాస్త దూరంలో రవి అక్కడ నిలబడి వున్నాడు... పరుగెత్తుకుంటూ వెళ్లి ఏమైంది రా రవి ఇంత రాత్రి వేళ ఇక్కడ ఏం చేస్తున్నావ్ రా వెళ్లి పడుకుందాం. అని అనగానే లేదు నాన్నా నీతో ఒకరు ఏదో మాట్లాడాలంట నన్ను చాలా

ప్రాధేయపడుతున్నారు ... నువ్వు ఒక్క మాట వాళ్లతో మాట్లాడి వెళ్ళిపో చాలా దూరం నుంచి వచ్చారంట అని చెప్పగానే విషయం అర్ధం చేసుకున్న శేఖర్ .. ఎవరితో మాట్లాడాలో, ఆ వచ్చింది ఎవరో అని లోలోన భయపడుతూ పైకి ధైర్యం తెచ్చుకొని ఎవరు రా నాన్న వారు ....అని ప్రశ్నించాడు...

రవి ఇలా చెప్పడం ఆరంభించాడు...

నాన్న మీకు గుర్తుందా ! మీ చిన్నప్పుడు నాకు లాగానే ఆత్మలతో సంభాషించే శక్తి మీకు వుండేది... ఆరోజుల్లో మిమ్మల్ని కనిపెట్టుకొని వుండి దురాత్మలనుంచి మిమ్మల్ని హెచ్చరించి మీకు ఒక మార్గదర్శకాన్ని చూపించిన ఒక ఆత్మ మీకు తెలుసు కదా.. తనే ఇప్పుడు నా పక్కన వుంది.. తను నిన్ను ఎన్నో సంవత్సరములనుంచి అభిమానిస్తునే వుంది..మీతో తను ఏదో చెప్పాలనుకుంటుంది... మీరు అనుమతిస్తే తను చెప్పే మాటలు మీకు అందిస్తాను అని రవి వాళ్ల నాన్న గారితో అంటాడు... వాళ్ల నాన్న చిన్నగా తడి ఆరిన గొంతుతో ... ఇంతకీ తను ఎవరో ముందు కనుక్కో అని అంటాడు... రవి తనతో ఏదో మాట్లాడి ఇలా తను మాట్లాడుతున్నట్లుగా చెప్పనారంభిస్తాడు....

శేఖర్ నేను ఇప్పుడు నీకు చెప్పే విషయం నీకు చాలా ఆశ్చర్యంగాను, భాదగాను వుంటుంది.. కాని నేను ఆ రోజు నీకు చెప్పాను .... సమయం వచ్చినప్పుడు నేనే నీ వద్దకు వచ్చి చెప్తాను అని.. ఇప్పటికి ఆ సమయం రానే వచ్చింది...

శేఖర్ నువ్వు పుట్టకముందే నువ్వు నాకు పరిచయం.. అవును నువ్వు విన్నది నిజమే.. నీలో ప్రవహిస్తున్నది నా రక్తమే.. నేను మీ నాన్నగారి మొదటి భార్యను.. నీకు అమ్మను.... ఈ రోజు చాలా భాదాకరమైన రోజు ఏ తల్లి తన బిడ్డతో నేను నీ తల్లిని అని చెప్పుకొని వుండదు... బహుసా అలా చెప్పుకున్న మొదటి తల్లిని నేనే ఏమో ...

నా ప్రాణం పోతున్న సమయంలో కూడా నాకు ఇంత బాద

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Konni+Samvatsaramulaku+Mundu

* * *